క్లుప్తంగా

వాలీబాల్ పోటీలు ప్రారంభం



ఏలేశ్వరంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

ఏలేశ్వరం: పట్టణంలో శుక్రవారం వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక కంబాల పాలెం కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను మున్సిపల్ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, అలమండ చలమయ్య, మూది నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో 24 జట్లు పాల్గొంటాయని తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోనాల వెంకటరమణ, యండగండి నాగ బాబు, పెంద్ర శ్రీను, క్వారీ యూనియన్ అధ్యక్షుడు కుప్పుల నాగభూషణం, జై భీమ్ యూత్ సభ్యులు కుప్పుల కాశీ, గుమ్మాల రాంబాబు, నీలపల్లి నాగు, పిల్లా రవి, కండెల్లి రాజు, దుండి శ్రీను, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

తుని నుంచి భద్రాచలానికి బస్సు సర్వీసులు

తుని: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాది రాముని కల్యాణోత్సవాలకు వెళ్లే భక్తుల కోసం తుని నుంచి భద్రాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్టు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. తుని నుంచి బయలుదేరు బస్సులకు రిజర్వేషన్ సదుపాయం కలదన్నారు. తుని పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 73829 13216, 73829 21904 నంబర్లను సంప్రదించాలన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీలు



రాచపల్లిలో ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రత్తిపాడు: ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. నియోజకవర్గంలో ఎనిమిది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు చేపడుతున్నాయన్నారు. ఒక్కో బృందం ఎనిమిది గంటల పాటు నిర్విరామంగా పని చేస్తున్నట్టు చెప్పారు. ఎటువంటి అధారాలు లేకుండా నగదు, ఓటర్లను ప్రలోభపెట్టే సామగ్రి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసు

గండేపల్లి: ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై ఎస్.రామకృష్ణ తెలిపారు. మండలంలోని మురారి శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రాజమహేంద్రవరం వైపు నుంచి వస్తున్న రెండు కార్లలో ఒక కారు అద్దంపై స్టిక్కర్, మరో కారు ముందు భాగంలో ఫిక్స్ చేసిన ఇండిపెండెంట్ జెండాతో పాటు కారు డిక్కీలో ప్లకార్డులు, పాంప్లెట్స్ ఉండటంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేశామన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా
- రావికంపాడులో ఎన్నికల ప్రచారం



రావికంపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

తొండంగి: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా పిలుపునిచ్చారు. మండలంలోని రావికంపాడులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఎస్సీపేటలో అంబేద్కర్, పాత ఎస్సీపేటలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ 98 శాతం నెరవేర్చారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఓటమి భయంతో చంద్రబాబు బీజేపీ, జనసేనతో జతకట్టి జగన్‌ను గద్దెదించడమే అజెండాగా పెట్టుకున్నారన్నారు. కూటమి చేస్తున్న కుటిల యత్నాలను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు.. పేదలకు మంచి చేసిన జగన్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, వైఎస్సార్ సీపీ బీసీ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గాబు రాజు, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, పార్టీ నాయకులు అంగుళూరి సుశీలరాణి, దడాల విజయ్, రావికంపాడు గ్రామ కన్వీనర్ మేడిశెట్టి సుబ్బారావు, ఎంపీటీసీ వెల్నాటి వరలక్ష్మి, వెల్నాటి గంగాధర్, కోడూరి దివానం, సిద్దా శ్రీనివాసరావు, చవలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి



ఆత్మీయ సమావేశంలో తోట నరసింహాన్ని సత్కరించిన పార్టీ నేతలు

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం
- సీతారాంపురంలో ఆత్మీయ సమావేశం

జగ్గంపేట: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సూచించారు. మండలంలోని సీతారాంపురంలో శుక్రవారం గల్లా అప్పలరాజు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ తోట తోట నరసింహం, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త అత్తులూరి సాయిబాబును ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, జగ్గంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. అనంతరం తోట తోట నరసింహం, అత్తులూరి సాయిబాబును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, పార్టీ మండలాధ్యక్షుడు రావుల గణేష్‌రాజా, పార్టీ నేతలు గల్లా సత్తిబాబు, నవీన్, మడగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



తోట నరసింహం, రాంజీలకు ఆశీర్వచనాలు అందజేస్తున్న పండితులు

గండేపల్లి: మండలంలోని ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన నూకాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త, వైఎస్సార్ సీపీ నాయకుడు పాము సూరిబాబు, సీత దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీసీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం, ఆయన తనయుడు తోట రాంజీ విగ్రహ పతిష్ఠలో పాల్గొన్నారు. ఆలయ పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని తోట నరసింహం ఆకాంక్షించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, కొట్టు శివ, గుత్తుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు శంకర్ మల్లిక్ పర్యటన

కోటనందూరు: మండలంలోని పాతకొట్టాంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ శనివారం పర్యటిస్తారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు శుక్రవారం తెలిపారు. పాత కొట్టాంలో సాయంత్రం 4.30 గంటలకు సర్పంచ్ పసగడుగుల వరహాలు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చండీ హోమం

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ సూపరింటిండెంట్ ఐవీ రామారావు, ఆర్యవైశ్యసత్రం అధ్యక్షుడు పేరూరి గాంధీతో పాటు 25 మంది భక్తులు రూ.750 చొప్పున టిక్కెట్లు కొనుగోలు చేసి హోమంలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి
- మురారిలో ఎన్నికల ప్రచారం



మురారి ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట వాణి

గండేపల్లి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి అన్నారు. మండలంలోని మురారిలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఒబిణ్ని వీరబాబు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, పార్టీ నేతలు పాలచర్ల వెంకన్న చౌదరి, బొర్రంపాలెం సర్పంచ్ పోకల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. పార్టీ నాయకులు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, అక్షింతల రాజా తదితరులు శుక్రవారం గోకవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

విశ్రాంత ఉద్యోగికి సత్కారం



ప్రత్తిపాడులో ఈశ్వరరావును సత్కరిస్తున్న గ్రామస్తులు

ప్రత్తిపాడు: స్థానిక మునసబు గారి రామాలయంలో శుక్రవారం పీహెచ్‌డీ పొందిన విశ్రాంత ఉద్యోగి బేతా ఈశ్వరరావుకు పౌర సన్మానం జరిగింది. గ్రామానికి చెందిన బేతా ఈశ్వరరావు కాకినాడ పాలిటెక్నిక్‌లో డిప్లమా చేసి రాజమహేంద్రవరంలోని పేపర్ మిల్లులో ఉద్యోగం పొందాడు. ఉద్యోగ విరమణ అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ నుంచి 'ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్' అంశంపై పీహెచ్‌డీ (డాక్టరేట్ డిగ్రీ) పొందారు. ఈ సందర్భంగా ఈశ్వరరావును గ్రామ ఉప సర్పంచ్ మదినే నూకరాజు, శింగిలిదేవి సత్తిరాజు, కింగ్‌బాబు రాజు, దిడ్డి వెంకటరమణ, సీంద్రపు సుబ్బన్న, మదినే బాబ్జి తదితరులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చలమలశెట్టి సునీల్, తోట నరసింహం
- రాజుపాలెంలో ఎన్నికల ప్రచారం



రాజుపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తోట నరసింహం, సునీల్, రాంజీ

కిర్లంపూడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. మండలంలోని రాజుపాలెంలో శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయాల మండల కన్వీనర్ జోకా శ్రీను, తోట రాంజీ, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చలమలశెట్టి సునీల్, తోట నరసింహం మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఒక్కటే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, మండలాధ్యక్షుడు పెనగంటి రాజేష్, పసుపులేటి కోటేశ్వరరావు, గణేశుల రాజు, ఎన్.ప్రసన్నకుమార్, గణేశుల శ్రీను, కంట చక్రధర్ దొమ్మేటి బాసు, దొమ్మేటి విజయకుమార్, తోటాడ నగేష్, ఓలేటి రాజు, దోమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- ఏలేశ్వరంలో పార్టీ శ్రేణులతో సమావేశం

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సూచించారు. స్థానిక వేదిక ఫంక్షన్ హాలులో శుక్రవారం నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. సర్వేలన్నీ వైఎస్సార్ సీపీకే అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలన్నారు. సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు పర్వత రాజబాబు, గోళ్ల కాంతి సుధాకర్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై సిబ్బందికి శిక్షణ



ప్రత్తిపాడు హైస్కూల్‌లో పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్న ఈఆర్వో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు: ఎన్నికల్లో పోలింగ్ ఆఫీసర్లు (పీఓ), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు (ఏపీఓ) సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్రీనివాసరావు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలింగ్ విధులపై పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇచ్చారు. తొలిరోజు శిక్షణకు 270 మంది పీఓలు, ఏపీఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలింగ్‌కు ముందు కేంద్రంలో ఏజెంట్ల పర్యవేక్షణలో మాక్ పోలింగ్, కౌంటింగ్ నిర్వహించాలని సూచించారు. ఓటు వేయడం, వేసిన ఓటు ఎవరికి పడిందనే నిర్ధారణ తదితర వాటిని పరిశీలించిన తర్వాత పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తే ఎలాంటి సందేహాలకు తావుండదన్నారు. పోలింగ్ సామగ్రిని కేంద్రానికి తరలించడం నుంచి తిరిగి అప్పగించేంత వరకూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీఓ, ఏపీఓల విధులు, పోలింగ్ నిర్వాహణ, ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. పోస్టల్ బ్యాలెంట్ ఫారం–12, హేండ్ బుక్, మెటీరీయల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి తహసీల్దార్లు ఎస్.నరసింహరావు, వై.రంగారావు, సీహెచ్ విద్యాపతి, ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె.శివప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించండి

- మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్
- తునిలో ఎన్నికల ప్రచారం



తునిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న శంకర్ మల్లిక్, నాయకులు

తుని: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్ కోరారు. శుక్రవారం తుని పట్టణం 8వ వార్డులో కౌన్సిలర్ మంతిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. తుని మున్సిపాలిటీని మంత్రి దాడిశెట్టి రాజా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాను గుర్తుపై ఓటేసి కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను, తుని ఎమ్మెల్యేగా దాడిశెట్టి రాజాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, పార్టీ తుని పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా



రౌతులపూడిలో రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు



రాచపల్లిలో అధికారులకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

రౌతులపూడి: ప్రజలకు నిస్వార్థంగా సేవలందించే భాగ్యం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే తామంతా ఉంటామని గ్రామ వాలంటీర్లు ముక్తకంఠంతో చెప్పారు. మండలంలోని రౌతులపూడిలో 50 మంది, ఎస్.పైడిపాలలో 11 మంది, రాజవరంలో 11 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

రాచపల్లిలో 32 మంది..

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని రాచపల్లిలో 32 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమను ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం విధులకు దూరం చేయడానికి నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయమే లక్ష్యంగా కష్టించి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు గొర్లు రాంబాబు, ఒమ్మి మణికంఠ, మధు మణికంఠ, చింతపల్లి సంధ్య, రాచపల్లి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

పెదశంకర్లపూడిలో 12 మంది..

ప్రత్తిపాడు: మండలంలోని పెదశంకర్లపూడి గ్రామానికి చెందిన 12 మంది వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామ పత్రాలను ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీ కేవీవీఎస్ కాశీ విశ్వనాథానికి అందజేశారు.

ఏలేశ్వరంలో 64 మంది..

ఏలేశ్వరం: నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్న తమపై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపక్షాలు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. పట్టణంలోని 4, 5, 6, 7, 8 సచివాలయాలకు సంబంధించి 64 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను మున్సిపల్ మేనేజర్ కె.శ్రీనివాసరావుకు అందజేశారు.

ఇంటర్‌లో మెరిసిన కుసుమాలు

- సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



ఎన్ అనూష



వి.రాజేశ్వరి

రౌతులపూడి: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. రౌతులపూడి మండలం ఎ.మల్లవరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలకు ఈ ఏడాది 58 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మంది (68.9శాతం) ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 70 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 34 మంది(49 శాతం) ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇంటర్ ఎంపీసీలో కాంద్రకోట ఉదయ్‌కుమార్ 849 మార్కులు, బైపీసీలో బడుగు తేజ 875 మార్కులతో సత్తా చాటారు. ములగపూడి మహిళా జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 17మందికి ఇద్దరు, సెకండియర్‌లో 40 మందికి 20 మంది(50 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో 61.4 శాతం ఉత్తీర్ణత

తుని రూరల్: మండలంలోని హంసవరం ఆదర్శ విద్యాలయం (ఏపీ మోడల్ స్కూల్)లో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో 61.4 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ పద్మజ శుక్రవారం తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 70 మంది పరీక్షలు రాయగా 43 మంది (61.4 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 53 మందికి గాను 39 మంది (73.5 శాతం) ఉత్తర్ణత సాధించారని వివరించారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

కోటనందూరు: ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో అల్లిపూడి కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్టియర్ పరీక్షలకు 36 మంది విద్యార్థినులు హాజరు కాగా 24 మంది (66 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఎస్.అనూష 500 మార్కులకు 467 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండియర్ పరీక్షలకు 38 మంది విద్యార్థినులు హాజరు కాగా 20 మంది (52 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వి.రాజేశ్వరి 1000 మార్కులను 923 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఎస్ఓ జి.రాజేశ్వరి అభినందించారు.

శంఖవరం: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. మెదటి సంవత్సరం ఎంపీసీలో 75 శాతం, బైపీసీలో 64 శాతం, సీఈసీలో 47 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. రెండో సంవత్సరం ఎంపీసీలో 65 శాతం, బైపీసీలో 54 శాతం, సీఈసీలో 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

సత్యదేవ కళాశాలలో...

అన్నవరం: ఇంటర్ ఫలితాల్లో స్థానిక సత్యదేవ జూనియర్ కళాశాల విద్యార్థులు తక్కువ మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 217 మంది హాజరు కాగా కేవలం 89 మంది (41 శాతం), ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 121 మంది హాజరు కాగా 66 మంది (55 శాతం) ఉత్తీర్ణులైనట్టు అధికారులు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 52 శాతం ఉత్తీర్ణత

గోకవరం: మండలంలోని ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 52 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 119 మంది విద్యార్థులకు 62 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కొత్తపల్లి వీరగణేష్ అర్జున శ్యామల 1000 మార్కులకు 937 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కొత్తపల్లి వీరలక్ష్మి 908 మార్కులు, అయినాల గౌతమ్ సాయిశ్రీహర్ష 890 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎల్.హిందుఅన్విక 433 మార్కులు, బైపీసీలో కొత్తూరి విజయ్‌కుమామార్ 425 మార్కులు, బొబ్బిలి యశోద లక్ష్మి 402 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ కేఎస్ఎస్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

తుని: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, రామకృష్ణ శుక్రవారం తెలిపారు. బాలికల జూనియర్ కళాశాలకు సంబంధించి ఇంటర్ ఫస్టియర్‌లో 217 మందికి 86 మంది (40 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 157 మందికి 81 మంది (52 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు సంబంధించి ఫస్టియర్ 79 మందికి 15 మంది (18.99 శాతం), ద్వితీయ ఏడాదిలో 46 మందికి 25 మంది (54.35) ఉత్తీర్ణిత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు.

ఇంటర్‌లో మిశ్రమ ఫలితాలు

ఏలేశ్వరం: ఇంటర్ ఫలితాల్లో మండల విద్యార్థులు మిశ్రమ ఫలితాలు సాధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 127 మంది విద్యార్థులకు గాను 38 మంది (30 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 111 మంది విద్యార్థులకు 66 మంది ఉత్తీర్ణత సాధించగా 67 శాతం వచ్చింది. ద్వితీయ సంవత్సరం బైపీసీలో పి.ప్రవీణ్‌కుమార్ 890, ఎంపీసీలో ఎస్.ఫిలిప్ 854, సీఈసీలో పి. పెదదుర్గ 793, హెచ్ఈసీలో వై.లోవలక్ష్మి 667 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీప్రకాష్' జయకేతనం



టి.వెన్నెల



డి.సాయి శ్రీనివాస్



కే.లాస్య నందిని



సాయి నిహారిక



మేఘన



జి.వర్షిణి

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ భానుమూర్తి తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో టి.వెన్నెల 1000కి 982, డి.సాయి శ్రీనివాస్ 1000కి 980 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో కె.లాస్యనందిని 1000కి 979 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఫస్టియర్ ఎంపీసీలో డీవీఎస్ సాయి నిహారిక 470కి 464, ఎస్.మేఘన 470కి 463, బైపీసీలో జి.వర్షిణి 440కి 428 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ అధ్యాపకులు అభినందించారు.